జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
శనివారం | 28 | మార్చి | 2026 ◆ పేజీలు : 11



## రిజర్వాయర్ల పనులను వేగవంతం చేయాలి

- భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధి కోసం కొనసాగుతున్న నష్కల్ రిజర్వాయర్, కెనాల్, పాలకుర్తి రిజర్వాయర్, నవాబుపేట రిజర్వాయర్, కెనాల్ లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి

మిగతా 2 లో...



2 లో

# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం

- వాడవాడనా ఆలయాల్లో ఘనంగా సీతారాముల కళ్యాణం
- పులకించిన భక్త జనం
- రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు



## భక్తి పరవశంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ దంపతులు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 27 ప్రజాజ్యోతి:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్పిడీసీఎల్ సిఎండీ వరుణ్ రెడ్డి తో కలిసి రెవెన్యూ కాలనీలోని శ్రీరామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పట్టువస్త్రాలు

మిగతా 2 లో...



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- రైతులకు మద్దతు ధరల భరోసా ఎమ్మెల్యే నాగరాజు




**వర్ధన్నపేట మార్చి 27, ప్రజాజ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్‌లో, అలాగే హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని నందనం సొసైటీలో తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే నాగరాజు శుక్రవారం ప్రారంభించారు. మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...

## ధర్మసాగర్ రిజర్వాయర్ పరిశీలన

- జే. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కేంద్ర జల శక్తి కార్యదర్శి పర్యటన



**ధర్మసాగర్, మార్చి-27 (ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ రిజర్వాయర్, దక్షిణ ప్రధాన కాలువను కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు శుక్రవారం పరిశీలించారు. ధర్మసాగర్ దక్షిణ ప్రధాన కాలువకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే జే. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 పైప్‌లైన్ పనుల పురోగతిని కూడా అడిగి తెలుసుకుని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన

మిగతా 2 లో...

## భక్తి పరవశంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ దంపతులు



(మొదటి పేజీ తరువాయి... )

సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ దంపతులు, ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ మనకు ధర్మం, న్యాయం, సత్యనిష్ఠ వంటి విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. భగవాన్ శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, సౌహార్దత పెంపొందించుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛత, భద్రత, తాగునీటి వంటి సౌకర్యాలను సమకూర్చినట్లు వివరించారు. భక్తులు భక్తి భావంతో , క్రమశిక్షణతో పూజల్లో పాల్గొని పండుగను ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ రిజర్వాయర్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి... )

పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పునరావాస పునరుద్ధరణ కమిషనర్ శివకుమార్ నాయుడు, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ సంయుక్త కమిషనర్ కుల్దీప్ సింగ్, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ప్రధాన ఇంజనీర్ రమేష్ బాబు, చీఫ్ ఇంజనీర్ సుధీర్, సాగునీటి విభాగం అధికారి రాం ప్రసాద్, ఇంజనీర్లు సీతారాం, మంగీలాల్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సాగునీటి శాఖ అధికారి రామ్మోహన్, మెగా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి... )

ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన ధరలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు పండించిన మొక్కజొన్నలకు సరైన మద్దతు ధర లభించేలా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా రైతులు నేరుగా కేంద్రాలకు తమ పంటను తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం రాంనగర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సర్పంచ్ భేతి సాంబయ్యతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మార్క్ ఫెడ్ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిజర్వాయర్ల పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

వి.ఎల్. కాంతా రావు శుక్రవారం సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూల మొక్కను భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతా రావుకు అందజేసి, స్వాగతించారు. అనంతరం ప్రాజెక్టుల పురోగతిపై సమగ్రంగా మ్యాపింగ్ ద్వారా సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ఎటువంటి ఆలస్యం లేకుండా పనులను ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల ప్రాంతంలో రైతులతో మాట్లాడి, వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సాగు నీరు అందుబాటులోకి రావడం చేత రైతులకు కలిగే లాభాలను వివరించారు. రిజర్వాయర్ల పనులు పూర్తయిన తర్వాత సాగునీటి వసతి మెరుగుపడి, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో ఘనపూర్ స్టేషన్ ఆర్డీఓ వెంకన్న, నీటి పారుదల శాఖ ఎస్ఈ సీతారాం, వరంగల్ సీఈ ఆర్. సుధీర్, హైదరాబాదు ఈఎన్సీ. ఓవీ. రమేష్ బాబు, ఇతర సంబంధిత అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.



# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం

- వాడవాడనా ఆలయాల్లో ఘనంగా సీతారాముల కళ్యాణం
- పులకించిన భక్త జనం
- రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**వరంగల్ సిటీ, మార్చి 27(ప్రజా జ్యోతి):** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు నగరంలో ఘనంగా జరిగింది. పలు ఆలయాలు, కాలనీలలో ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని రంగశాయిపేట లో గల ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. భద్రాచలం తర్వాత అంతటి వైభవంతో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించే క్షేత్రంగా రంగశాయిపేట దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉండటం విశేషం. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ధ్వజారోహణము, భేరి పూజ అనంతరం వద్దిరాజు శ్యాంసుందర రావు నివాసం వద్ద ఎదురుకోళ్ళ సేవా కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. తదుపరి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు ఆలయ కళ్యాణ మండపంలో దేవస్థానం అర్చకుడు తిరుమల శ్రీధర్ ఆచార్యులు శ్రీ సీతారాముల వారి కళ్యాణ తలంబ్రాలు అత్యంత శాస్త్రోక్తంగా, భక్తి పరవశంలో నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై 'శ్రీరామ జయరామ జయ జయ రామ' నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు హాజరై సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం అనంతరం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరామనరసింహ శాస్త్రి, ఆలయ స్థల దాతలు వద్దిరాజు శ్యాంసుందర్రావు, కోడిపాక మార్కండేయ కుటుంబ సభ్యులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆవునూరి కుమారస్వామి, విలాసాగరం శ్రీనివాస్, వద్దిరాజు శ్రీనివాసరావు, సోమ అనిల్, బొల్లెపల్లి సరిత మరియు బోలుగొడ్డు అనిల్, శిరీష్, ఆలయ ఈఓ ఎన్ వెంకట్రావు మరియు గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ››› తెలంగాణ కాలనీలో......

రంగశాయిపేటలోని తెలంగాణ కాలనీలో శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు సప్తగిరి మంత్రోచ్చరణల మధ్య కల్యాణ వేడుకలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొల్లూరి యోగానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు పెద్ది ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి శ్రీనాథ్, కోశాధికారి కిరణ్, మాల్యాద్రి, రవీందర్, ప్రభాకర్, నరేందర్ రెడ్డి, హరిలాల్ మరియు మహిళా భక్తులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ››› విశ్వనాధ కాలనీ

### అభయాంజనేయ స్వామి దేవాలయంలో....

41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీలోని శ్రీ ఆభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. దేవాలయ కమిటీ చైర్మన్ కర్నె రవీందర్ మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పూజారి జాగర్లపూడి కోటయ్య శర్మ మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం భక్తులు సమర్పించిన విరాళాలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్, బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు దంపతులు, గంట రవికుమార్, వన్నా ల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, కార్పొరేటర్లు గుండేటి నరేందర్, పోశాల పద్మ, సిద్ధం రాజు, నాయకులు గడ్డం యుగేందర్ గారు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు ఘనంగా ముగింపు





- **లక్షపుష్పార్చన,సీతా రామ కళ్యాణం వైభవం**



**హనుమకొండ, మార్చి 27 (ప్రజా జ్యోతి)**
చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు తొమ్మిదవ రోజుకు చేరుకుని ఘనంగా ముగిశాయి. శుక్రవారం జరిగిన కార్యక్రమాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం కల్పోక్త విధానంలో విశేష జప, హోమ, అర్చన,అభిషేకాలునిర్వహించారు. అమ్మవారికి గులాబీ పూలతో లక్షపుష్పార్చన ఘనంగా నిర్వహించి,నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి – నీలిమ దంపతులు సౌజన్యంగా నిర్వహించారు.దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ధర్మకర్తల మండలి చైర్మన్ డా॥ శివసుబ్రహ్మణ్యం, ఇతర ధర్మకర్తలు, ప్రధానార్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతుల మీదుగా లక్షపుష్పార్చన క్రతువు నిర్వహించబడింది.శ్రీ రామ నవమి సందర్భంగా హనుమదాలయంలో హనుమత్సీతా రామలక్ష్మణులకు విశేష పూజలు నిర్వహించి, శ్రీరామ జన్మోత్సవం, చండీ హవనం, మహాపూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు స్నపన మండపంలో శ్రీ సీతా రామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ఈఓ రామల సునీత మాట్లాడుతూ, తొమ్మిది రోజులపాటు నిర్వహించిన ఉత్సవాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కూడా ఘన స్వాగతం పలికారు. భక్తుల సౌకర్యార్థం శాశ్వత ప్రాతిపదికన జర్మన్ టెంట్లు ఏర్పాటు చేయడానికి రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు .అలాగే, భక్తులు స్వయంగా కుంకుమార్చనలు నిర్వహించేందుకు పంచలోహాలతో తయారు చేసిన అమ్మవారి పాదపద్మాలను వ్యాపారవేత్త బాక రాజు చంద్రశేఖరరావు – రాజశ్రీ దంపతులు ఆలయానికి సమర్పించారు. వాటిని ఆగమ శాస్త్ర పద్ధతిలో ప్రతిష్ఠించి ఆలయ అధికారులకు అప్పగించారు. శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారి దర్శనానికి భారీగా తరలివచ్చారు.

## దేవాదుల పంప్ హౌస్ పరిశీలన

- **కేంద్ర జల శక్తి కార్యదర్శి పర్యటన**





**హసన్ పర్తి,మార్చి-27(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌తో పాటు ధర్మసాగర్ రిజర్వాయర్, దక్షిణ ప్రధాన కాలువను కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు శుక్రవారం పరిశీలించారు. దేవన్నపేట పంప్ హౌస్, ధర్మసాగర్ దక్షిణ ప్రధాన కాలువకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పునరావాస పునరుద్ధరణ కమిషనర్ శివకుమార్ నాయుడు, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ సంయుక్త కమిషనర్ కుల్దీప్ సింగ్, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ప్రధాన ఇంజనీర్ రమేష్ బాబు, చీఫ్ ఇంజనీర్ సుధీర్, సాగునీటి విభాగం అధికారి రాం ప్రసాద్, ఇంజనీర్లు సీతారాం, మంగీలాల్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సాగునీటి శాఖ అధికారి రామ్మోహన్, మెగా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భవనం పైనుండి పడి వ్యక్తి మృతి



**శాయంపేట మార్చి 27 ప్రజా జ్యోతి :** కోతుల నుండి తప్పించుకోబోయి భవనం పై నుండి కాలు జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం పత్తిపాక గ్రామానికి చెందిన తడుక కర్ణాకర్ 51 ఎల్ఐసి ఏజెంట్ గా పని చేస్తున్నాడు,శుక్రవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో తన ఇంట్లోకి కోతులు చొరబడి తనపై దాడికి ప్రయత్నించగా వాటి నుండి తప్పించుకోబోయి భవనం పై నుండి కాలు జారి పడి తీవ్ర గాయాలు కావడంతో ఇంట్లో వారు వెంటనే ఎంజిఎం కు తీసుకెళ్లారు.చికిత్స పొందుతూ మరణించినట్టు ఎస్సై తెలిపారు. గ్రామంలో ఉన్న కోతుల బెడదను నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం చొరవ తీసుకొని కోతులను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## సాయిపేటలో ఘనంగా శ్రీ సీతా రామాంజనేయ స్వామి రామనవమి వేడుకలు



**ధర్మసాగర్,మార్చి 27(ప్రజా జ్యోతి )** ధర్మసాగర్ మండలంలోని సాయిపేట గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో రామనవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా పల్లకి సేవ, హారతి కార్యక్రమాలు, ప్రసాద పంపిణీ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయిపేట సర్పంచ్ ఆడాలి లక్ష్మి నాగరాజు, ఉప సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆడాలి లక్ష్మి నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఐక్యత, సాంప్రదాయాలు మరింత బలపడతాయని తెలిపారు. భక్తులు ఆనందోత్సాహాలతో రామనవమి వేడుకలను జరుపుకోవడం విశేషంగా నిలిచింది.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**దామెర, మార్చి 27 (ప్రజాజ్యోతి ):** హనుమకొండ జిల్లా దామెర మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణం వైభవం గా నిర్వహించారు. ఒగ్లాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణం భక్తి శ్రద్దలతో జరిపారు. తక్కళ్లపాడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలను అత్యంత ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాడి వసంత రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో అద్భుతంగా సాగింది. ఉదయం వేళ నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీరాముడి దర్శనం చేసుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఆలయ పరిసరాలు పూలతో, రంగురంగుల లైటింగ్ తో అందంగా అలంకరించడంతో పండుగ శోభ మరింత పెరిగింది. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి వందలాది మంది భక్తులకు భోజన ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సేవలందిస్తూ ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో భక్తి గీతాలు పాడుతూ కార్యక్రమాన్ని మరింత భక్తిరసభరితంగా మార్చారు. సాయంత్రం వేళ భజన కార్యక్రమాలు, హారతులు నిర్వహించగా గ్రామం మొత్తం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని శ్రీరాముడి జీవితాన్ని ప్రతిబింబించే నృత్యాలు, నాటికలు ప్రదర్శించడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో పాల్గొని పండుగను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు భారీగా పాల్గొని శ్రీరామనవమి వేడుకలను విజయవంతం చేశారు.

## భారత్ గ్యాస్ గోదాంను పరిశీలించి న ఆర్డిఓ వెంకన్న

**కొడకండ్ల, మార్చి 27 ( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రము లోని భారత్ గ్యాస్ గోదామును శుక్రవారం స్టేషన్సూప్వర్ ఆర్డిఓ డి.ఎస్ వెంకన్న తనిఖీ చేశారు. రికార్డు లను పరిశీలించారు నిల్వలు, బుకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వంటగ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల మాత్రం నిల్ అని గ్యాస్ ఏజెన్సీలు సరఫరా ఆపారని, ఏజెన్సీలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ఎప్పుడు సరపర చేస్తే అప్పుడు అందుబాటులో వస్తాయని, వంట గ్యాస్ ను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్.ఐ అశోక్ కు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రమేష్, గోదాం ఇన్చార్జి గోనె సోమిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న డిసిపి రాజమహేంద్ర నాయక్



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిసిపి రాజమహేంద్ర నాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గంగు సామామూర్తి శర్మ డిసిపికి తీర్థ ప్రసాదాలు అందించి ప్రత్యేక ఆశీర్వాదం అందించారు. పూజా కార్యక్రమంలో వాణి, లక్షి , రాజేశ్వరి, నర్సమ్మ, కిరణ్, దీక్షిత, ఈశాన్విత, చారి, అరుణ్, సంతోష్, శ్రీకాంత్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం



**ఖానాపుర ం/ మార్చి: 27(ప్రజాజ్యోతి)** ఖానాపురం మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ పవిత్ర మహోత్సవంలో గ్రామాలలోని ప్రముఖులు సీతమ్మ వారికి, శ్రీరామచంద్ర స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించి, అర్చకుల వేదమంత్రాలతో కల్యాణ మహోత్సవం జరిపించారు. ఈ మహత్తర ఘట్టాన్ని వీక్షించడానికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్సవ సందర్భంగా శ్రీరామనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. పండుగను పురస్కరించుకొని గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంలో మంగళ వారి పేట గ్రామంలోని దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ వేడుకలకు ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతలు నిర్వర్తించారు.

## సిసి రోడ్డు పనులకు శ్రీకారం



**నల్లబెల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి):** మండలం లోని బుచ్చిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో గ్రామ అభివృద్ధికి పెద్ద పట్టం కట్టినట్టైంది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా పనులకు శుభారంభం జరిగింది. కార్యక్రమంలో వైనాల అశోక్, మండల కార్యదర్శి జిల్లా మునీందర్, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు బౌసింగ్, మాజీ సర్పంచ్ రవీందర్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, పోగుల కుమారస్వామి, మోర్తాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బాదావత్ భద్రమ్మ, ఉప సర్పంచ్ బాలాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు బాలాజీ నాయక్, వార్డు సభ్యులు, గ్రామ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సిసి రోడ్డు గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను అందించడంతో పాటు అభివృద్ధికి దోహదం చేయనుందని స్థానికులు తెలిపారు.

# వరికోల్‌లో వైభవంగా ప్రారంభోత్సవాలు









- **శివాజీ విగ్రహ ఆవిష్కరణ, ఫంక్షన్ హాల్ ప్రారంభం**
- **ఘనంగా సీతారాముల కళ్యాణం**

**నడికూడ, మార్చి 27, (ప్రజా జ్యోతి):** నడికూడ మండలంలోని వరికోల్ గ్రామంలో శుక్రవారం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం, శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి, రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీరామ నవమి సందర్భంగా గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అర్చకుల వేదమంత్రాల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజల దీర్ఘకాల స్వప్నమైన ఎస్ఆర్ఎల్ నూతన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అందించిన సహకారాన్ని గ్రామస్తులు అభినందించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సీతారాముల కళ్యాణం అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దగ్గర కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, ఉపసర్పంచ్ మురాల భుజంగరావు, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ్, వార్డు సభ్యులు పిట్ట మల్లేష్, నేరెళ్ల కరుణాకర్, పర్శ ఎల్లస్వామి, గజ్జి తిరుపతి, కురుమిల్ల శ్రీనివాస్, పర్శ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక పర్యటన

- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పాలకుర్తి మండలంలో ఆకస్మిక పర్యటన చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మందుల గది, ల్యాబ్, ఇన్ పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి, రోజూవారి రోగుల సంఖ్య, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే తరచూ వచ్చే కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు సమయానికి సరైన చికిత్స అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి విభాగం శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బంది హాజరు, రికార్డులను తనిఖీ చేసి, విధుల్లో గైర్హాజరు, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మందుల నిల్వలను పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రులు నాణ్యమైన, సమయానుకూల వైద్య సేవలు అందించే కేంద్రాలుగా ఉండాలని, టీకాలు, అత్యవసర ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో సేవలు అందించాలని సూచించారు. అదే విధంగా ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రం పరిధిలో గల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాలను, భోజనశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై కలెక్టర్ సమగ్ర తనిఖీ నిర్వహించారు. వంట చేసే విధానం, ఆహారం ఉడికించే విధానం, ఉపయోగిస్తున్న బియ్యాన్ని, పప్పులు, ఉల్లిగడ్డలు, తదితర సరుకుల నాణ్యతను పర్యవేక్షించారు. వంటశాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అన్ని పాత్రలు, వంటగది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆహారం తయారీలో కూడా నాణ్యతాప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు.విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించారు. ఈ మేరకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన కుకింగ్ సిబ్బంది పనితీరును కూడా పరిశీలించి, పలు సూచనలు చేశారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. శనివారం పరీక్ష ఉన్నందునవారు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకుంటూ, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై, మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని, పునశ్చరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ తనిఖీలో ప్రిన్సిపల్ స్వరూప, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "బాల్యవివాహం - బతుకు ఆగం"

- బాల్యవివాహాలు జరిపినా, మైనర్ పిల్లను పనిలో పెట్టుకున్నా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు
- జిల్లా సంక్షేమ అధికారి, ఈపి ప్రేమలత




**మంగపేట, మార్చి 27 ప్రజాజ్యోతి:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99 రోజుల) ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శుక్రవారం మంగపేట మండలంలోని మల్లూరు, బోరునర్సాపురం గ్రామాల్లో బాల్య వివాహ నిరోధక చట్టం–2006 మరియు బాల కార్మిక నిషేధ చట్టం & క్రమ బద్ధీకరణ–2016 లో గ్రామస్థులకు మరియు కూలీలకు సామూహిక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయా చట్టాల తీరును, అలాగే ముఖ్యంగా గోదావరి పరీవాహక ప్రాంతమైన మంగపేట మండలంలో మిరప తోటల్లో 18 సం.,ల లోపు చిన్న పిల్లలతో చేయించడం చట్టరీత్యా నేరమని దీనికి గాను 2 సం.ల జైలు శిక్ష, 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత వివరించడం జరిగింది.అనంతరం కస్తూర్బా బాలికల విద్యాలయం మంగపేట పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో బాల్యవివాహ నిషేధ చట్టం–2006 పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పరిరక్షణ అధికారి నన్నెబోయిన హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలకి జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరై అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహంతో బ్రతుకు ఆగం అవుతుందని అన్నారు. 18 సం.లు నిండని అమ్మాయిలకు, 21 సం.లు నిండని అబ్బాయిలకు వివాహం చేస్తే అది బాల్య వివాహం క్రిందకు వస్తుందని అన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన, సహకరించిన లేదా నిర్వహించినా అటువంటి వ్యక్తులకు చట్టపరంగా 2 సం.ల జైలు శిక్ష మరియు 1. లక్ష రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని వివరించారు. మన తెలంగాణా రాష్ట్రంలో బాల్యవివాహాలను నిర్మూలించడం కోసం ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందని, అందులో భాగంగా బాల్యవివాహాలు లేని జిల్లాగా మన ములుగు జిల్లాను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో గిరిజన మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ దివాకర మార్గ నిర్దేశకత్వంలో "బాల్యవివాహం – బతుకు ఆగం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, మహిళలు, యువకులు మరియు జిల్లా ప్రజలంతా ముందుకు వచ్చి బాలలకు స్నేహ పూర్వక జిల్లాగా మన ములుగును తీర్చిదిద్దుదామని కోరారు.అనంతరం సభాధ్యక్ష వహించిన పరిరక్షణ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ నేటి యువతరం అనవసరమైన ఆలోచనలతో అవసరం లేని ఆకర్షణలకు లోనయ్యి జీవితాన్ని వృథా చేసుకుంటున్నారని, ముఖ్యంగా యువకులు చట్టపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున విద్యార్థులు లక్ష్యంపై మాత్రమే దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఏ.నరేష్ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయస్సు లోనే టెక్నాలజీ మోజులో ఆరోగ్యాన్ని, జీవితాన్ని నిర్వీర్యం చేసుకుంటున్నారని, ఈ వయస్సులో కేవలం చదువుపై దృష్టిపెట్టాలని సూచించారు. 18 సం.ల లోపు పిల్లలు ఎలాంటి ఆపత్కాలంలో ఉన్నా వెంటనే 1098/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఎల్ కౌన్సిలర్ రజిని, సూపర్వైజర్ వి. సుదర్శన్, కేస్ వర్కర్ వై. చంటి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ డి. ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్



**పర్వతగిరి, మార్చి 27 (ప్రజాజ్యోతి)** మండలంలోని కల్లెడ గ్రామంలోని పెద్ద మోరి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఎన్ఆర్జియస్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో ఐదవ వార్డులో ఈ పనులను గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ ప్రారంభించి, వెంటనే కాంక్రీటు పనులను చేపట్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు కేటాయిస్తున్న నిధులు గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చిరుత విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాడి రాజేశ్వర రావు, జిల్లా కుమార్, వడ్లకొండ ప్రసాద్, ముదురకోల ప్రసాద్, బుర్కి సారమ్మ, కారోబార్ దాసరి మధు, అలాగే స్థానికులు బోనగిరి దుర్గేష్, దాసరి లచ్చయ్య, చిన్నపాక రవి, దూడయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

- పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**నర్సంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలోనీ కోర్టు పక్కన శ్రీ కనకదుర్గా మాత దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి.ముఖ్యఅతిథిగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించి,స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ రాముడి అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.సీతారాముల కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించడం జరిగింది.స్వామివారి కల్యాణోత్సవంలో శ్రీ కనకదుర్గా మాత దేవాలయం కమిటీ సభ్యులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం

- అందరికీ శ్రీ రామా నవమి శుభాకాంక్షలు తెలియజేసిన రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)** నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణం రామాలయం వీధిలోని రామాలయ ఆలయంలో సీతా రాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని అడుగుజాడల్లో నడవాలని, సేవా కార్యక్రమంలో పాల్గొనాలని,ప్రజలంతా సుభిక్షంగా అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, అబ్బారబోయిన రాజు, కోమండ్ల సప్తగిరి,సామల ప్రవీణ్, చిలువేరు అన్వేష్,కుసుమ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన గుడి వంశీధర్ రెడ్డి దంపతులు

**లింగాల గణపురం, మార్చ్ ,27 (ప్రజాజ్యోతి )** మండలంలోని జీడికల్ గ్రామంలోనివీరాచల జీడికంటి రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని శ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు కళ్యాణ మహోత్సవం లో జనగాం డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లూరి శివ కుమార్ , ఆలయ చైర్మన్ ఏలేమూర్తి , ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు, భక్తులు హాజరయ్యారు.



## ధర్మారావుపేటలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**గణపురం ప్రజాజ్యోతి మర్చి 27** ధర్మారావుపేటలోని శివాలయ ప్రాంగణంలో ఉమా మహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.ముఖ్య అతిథులు ఈ పవిత్ర మహోత్సవంలో సీతమ్మ వారి తరపున నారగాని ఎల్లస్వామి రమ దంపతులు, రాముల వారి తరపున గండు శ్రీనురాణి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు తలంబ్రాలను సమర్పించి కల్యాణ తంతును జరిపించారు.నిర్వహణ కమిటీ:ఉమా మహేశ్వర సేవా సమితి చైర్మన్ బపాణి సాంబయ్య, వైస్ చైర్మన్ తిప్పని విష్ణు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సమితి డైరెక్టర్లు ఆకుల రవి పాలకుర్తి సుభాష్ ఆకుల రాజుయెల్లంకి శ్రీనాథ్ కేశెట్టి వికాస్ రౌతు అశోక్ ఆకుల రాజుకుమార్ గంపల కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సీతారాముల కళ్యాణం



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 27** గణపురం మండలంలోని నగరంపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని డాక్టర్ పాశం నాగరాజు, సింధు దంపతులు నిర్వహించారు. నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ లు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**రఘునాథపల్లి, మార్చ్ 27 ( ప్రజాజ్యోతి )** రఘునాథపల్లి శ్రీరామ నవమి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని దొడ్డుగుట్ట శ్రీ అయోధ్య రామాలయం వద్ద ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్,పాశం రాజేంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో శ్రీ సీత రాముల కళ్యాణ వేడుకలు జరుగగా స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి -రాజీవ్ దంపతులు గ్రామపంచాయతీ తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు తీసుకెళ్లగా ఆలయ ధర్మకర్తలు పూర్ణ కుంభంతో ఎదుర్కొని మంగళహారతి ఇచ్చి స్వాగతం పలుకగా,సర్పంచ్ దంపతులు స్వామి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు.శ్రీ సీతారాముల కల్యాణ వేడుకను చోల్లేటి సంతోష్ కుమార్ శర్మ, పెండిపోలు శ్రీనివాస శర్మ చేత వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల కల్యాణ పూజలో సర్పంచ్ బొల్లం ఉమారాణి-రాజీవ్ దంపతులు, ఉప సర్పంచ్ ద్యావర యాకయ్య దంపతులు, గ్రామపంచాయతీ సెక్రటరీ కొయ్యడ బాలకిషన్ దంపతులు పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ సమయంలో భక్తులు కనులరా విక్షించి పునీతుల య్యారు.కళ్యాణ అనంతరం భక్తులు జైశ్రీరామ్,జైశ్రీరామ్ అంటూ దేవాలయ ప్రాంగణ మంతా హోరెత్తించి,భక్తి పరవశ్యంలో వారు మునిగి తేలారు.అనంతరం గ్రామ పెద్దలు అంతా కలిసి ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదా లను స్వీకరించారు. మొత్తం మీద శ్రీ సీతారాముల కళ్యాణం అందరూ కలిసి అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళి పెద్ద ఉపేందర్,గ్రామ పెద్దలు పోరెడ్డి రాఘవరెడ్డి, దుబ్బాక నాగేష్,శాతరాసి రాములు,బెల్దే నాగన్న,ఎడ్ల మల్లేష్,ఆకుల ఆంజనేయులు, బతోజు నరసింహ చారి, మినుముల వెంకట్ రెడ్డి,కోళ్ల రవి గౌడ్,పెర్నె రవి,వార్డు సభ్యులు బాలబోయిన శ్రీనివాస్,స్పందన్, టిడిపి మండల అధ్యక్షుడు బొక్క రామ చంద్రయ్య( చంద్రబాబు), మండల ప్రధాన కార్యదర్శి నరసింగరావు,సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం

- హెల్మెట్ ధరించండి ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోండి
- రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్

**రాయపర్తి మార్చి 27 ప్రజా జ్యోతి** హెల్మెట్ ధరించి ప్రాణాలను ప్రమాదాల భారీ నుండి రక్షించుకోవాలని, హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు సు సురక్షితంగా ఉంచుకోవచ్చునని రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపారు. శుక్రవారం అరైవ్... అలైవ్ లో కార్యక్రమం లోభాగంగా వాహనదారులకు పలు సూచనలు చేసారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు బడిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరిక చేశారు.చిన్న పిల్లలకు వాహనాలు చేతికి ఇవ్వరాదని తల్లిదండ్రులకు విజ్ఞప్తిచేసినారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ అనే కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలోఅరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులకు, విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై అయన పలు సూచనలు చేశారు.ప్రస్తుత కాలంలో మితిమీరిన వేగం, నిర్లక్ష్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధారణ గురించి వివరిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణ రక్షణ కవచమని పేర్కొన్నారు. అతివేగం వద్దుఅని విద్యార్థులకు వివరిస్తూ "వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అని గుర్తుచుకొని నిర్ణీత వేగ పరిమితిలోనే వాహనాలు నడపాలని సూచించారు.అదే విధంగా మద్యం సేవించి వాహనం నడప వద్దని,డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే ప్రమాదాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. డ్రై వింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం వల్ల దృష్టి మళ్లి ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిని నివారించాలనికోరారు.ముఖ్యంగా తల్లిదండ్రులను ఉద్దేశిం చి చిన్న వయసు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ 'అరైవ్ అలైవ్' లక్ష్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక యువత , వాహనదారులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా నిమ్మల సారయ్య

- ప్రధాన కార్యదర్శి గా ఐలయ్య







**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (మార్చి 27)**
మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు క్యాతారాజు రమేష్ (ఆంధ్రజ్యోతి ) తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నిమ్మల సారయ్య (వి 6 వెలుగు), ప్రధాన కార్యదర్శి గా కట్కూరి ఐలయ్య (తెలంగాణ వాణి ) ఉపాధ్యక్షులుగా ఉప్పుల రవి కిరణ్(ఆర్ బి న్యూస్), గుండారపు రమేష్,(భూగోళం) ప్రధాన కార్యదర్శిగా కట్కూరి ఐలయ్య,(తెలంగాణ వాణి) సహాయ కార్యదర్శిగా వేముల నవీన్ (నమస్తే తెలంగాణ) రాళ్ళబండి శ్రీనివాస్,(అక్షర దర్బార్) కోశాధికారిగా నాసాని విద్యాసాగర్,(న్యూస్ 10) ప్రచార కార్యదర్శిగా క్యాతరాజు రజనీకాంత్, (పీపుల్స్ డైరీ) ముఖ్య సలహాదారులుగా పెద్దోజు దేవేందర్,(ప్రజాజ్యోతి) సంయుక్త కార్యదర్శిగా చెక్క శ్రీధర్(నేటిదాత్రి),కార్యవర్గ సభ్యులుగా, తోకల వేణు,(ఈనాడు)చింతగింది రమేష్,(సాక్షి )బండారి మహేష్(హిందూస్తాన్ ), గుండబోయిన తిరుపతి(వార్త ), ఓరుగంటి రఘుపతి (ప్రజాప్రతిభ ), యాంసాని రాజు(ఆంధ్రప్రభ ), బొల్లపల్లి రమేష్ ప్రజాపక్షం ), చెర్లపల్లి వెంకటేశ్వర్లు( చట్టం ), ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు నిమ్మరసారయ్య మాట్లాడుతూ. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కార్యానికై అన్ని విధాలుగా సహకరిస్తానని నాపై ఉన్న నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సహకరించిన తోటి విలేకరులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ఎన్ ఈ పి-2020ను రాష్ట్రంలో అమలు చేయవద్దు

- డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్





**మహాముత్తారం, మార్చి 27.** ప్రజాజ్యోతిరాష్ట్రంలో ఎన్ ఈ పి-2020 విద్యా విధానాన్ని అమలు చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొస్తుందని ఈ ఎన్ ఈ పి-2020నీ రాష్ట్రంలో అమలు చేయవద్దని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి డిమాండ్ చేశారు. తేదీ 27 3 2026 శుక్రవారం నాడు మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యామన్ పల్లి లో డి టి ఎఫ్ మహా ముత్తారం మండల శాఖ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం ఒక స్పష్టత లేకుండా ఒక విధివిధానం లేకుండా ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధంగా ఉందని పేర్కొన్నారు.ఈ మధ్యకాలంలో విద్యా కమిషన్ రిపోర్ట్ కూడా టీచర్లకు జీతాలు తక్కువ చేయలనడం పాఠశాలలను క్లబ్ చేయలనడం లాంటి అంశాలతో పాటు ప్రస్తుతం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అని చెపుతూనే మరోవైపు బడ్జెట్లో విద్యారంగానికి సుమారు 8% నిధులు కేటాయించడం అనేది ఒక గందరగోళ పరిస్థితిని సృష్టిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లోనే అన్ని సౌకర్యాలు కల్పించి తరగతికి ఒక టీచర్ను తరగతికి ఒక గదిని నిర్మించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను నింపి పర్యవేక్షణ పెంచినట్లయితే విద్యారంగం కొంత గాడిన పడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించి రెసిడెన్షియల్ సిస్టమును పెట్టాలని డిమాండ్ చేశారు.మరో ముఖ్య అతిథులు జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ మరియు డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఏ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తులు వారి బెనిఫిట్స్ వారికి ఇవ్వాలని గత కొన్ని నెలలుగా ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.అదేవిధంగా ఇప్పటికే ఐదు డిఏలు రావాలని పి ఆర్ సి గడువు దాటి మూడు సంవత్సరాలు అవుతుందని అయినా ఇప్పటికీ వాటి గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు.ఈ కౌన్సిల్ సమావేశానికి మండల అధ్యక్షులు జే రాంసింగ్ అధ్యక్షత వహించగా మండల ప్రధాన కార్యదర్శి బి విజయ్ కుమార్ మౌఖిక నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీ ఎన్నికకు ఎన్నికల పరిశీలకులుగా సిహెచ్ ప్రభాకర్ (జిల్లా కార్యదర్శి), ఎన్నికల అధికారిగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఏ లక్ష్మణ్ నాయక్ వ్యవహరించారు.మండల అధ్యక్షులుగా జాటోత్ రాంసింగ్ మరియు ప్రధాన కార్యదర్శిగా బి విజయ్ కుమార్ లు ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా జి భాస్కర్ డి రత్నకుమారి,టి రాజేంద్రన్,ఎం తిరుపతి. కార్యదర్శులుగా సంపత్, కవిత,రాజేంద్రప్రసాద్, వెంకటేష్,రజితలు ఎన్నిక కాగా జిల్లా కౌన్సిలర్స్ గా ఏ.తిరుపతి, సిహెచ్ ప్రభాకర్, హెచ్ దేవి సింగ్, బి భాగ్యలక్ష్మి ,ఏ మల్లేష్,ఎల్ ప్రకాష్ లు ఎన్నికయ్యారు.ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎండి షరీఫ్, సభ్యులుగా అనిల్ అరుణ అపర్ణ తదితరులు ఎన్నికయ్యారు.

## వెంకటాపురం బిసి కాలనిలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు

- ఊరంతా రామ నామ స్మరణ
- భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం నిర్వహించిన గ్రామ పురోహితుడు కొడకండ్ల శ్రీనివాసచార్యులు





**సంగెం,మార్చి27(ప్రజాజ్యోతి );** గ్రామంలోని బిసి కాలనిలో శ్రీ రామనవమి వేడుకలు గ్రామ ప్రజలందరి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరిగాయి.చైత్ర శుద్ధ నవమిని పురస్కరించుకుని గ్రామస్తులంతా ఒకతాటిపైకి వచ్చి,చందాలు వేసుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితుడు కొడకండ్ల శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో కనులపండువగా నిర్వహించారు.రాముని తరుపున బొమ్మగాని సుహాసిని-శ్రీనివాస్,సీతా తరుపున పోశాల మౌనిక ప్రసాద్,పట్టు వస్త్రాలు తలాంబ్రాలు సమర్పించారు.వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కళ్యాణాన్ని గ్రామ ప్రజలంతా కనులారా వీక్షించి తరించారు.పండుగ సందర్భంగా గ్రామస్తుల సహకారంతో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా,ఐకమత్యంతో ఈ వేడుకలను విజయవంతం చేయడం విశేషం.సాయంత్రం స్వామి వారి శోభాయాత్రతో గ్రామం రామ నామ స్మరణతో మారుమోగింది.అదేవిధంగా ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు గ్రామ బొట్టుదారుడు యాదవ సంఘం పెద్దగొల్ల న్యాలా అశోక్ యాదవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇలాగే ప్రతి సంవత్సరం పండుగ ఘనంగా జరుపుకొవాలని గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం





**కొడకండ్ల, మార్చి 27 ( ప్రజాజ్యోతి ):** శ్రీ రామనవమి సందర్భంగా శుక్రవారం మండలంలో సీతారాముల కళ్యాణాన్ని భక్తులు ప్రజలు ఎంతో అందంగా వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సీత రామ చంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు అంగరం వైభవంగా వేద మంత్రోచనల మధ్య భక్తుల రామ నమః స్మరణతో నిర్వహించారు. సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ దంపతులు స్వామి వారి కి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని లోక కల్యాణం కోసం శ్రీ రామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అన్నారు. రామ రాజ్య పాలన స్థాపన కోసం పాటు పడాలని అన్నారు. కార్యక్రమం లో జి.పి పాలక వర్గ సభ్యులు, వేద పండితులు దక్షిణ మూర్తి, మౌర్య తదితరులు పాల్గొన్నారు.న ఏడునూతుల గ్రామంలోని శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని హైందవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ కమిటీ చైర్మన్ పెనగొండ యాకెంధర్, స్వామి వారికి పుస్తె మట్టెలు, తలంబ్రాలు సమర్పించారు. గ్రామ సర్పంచ్ మురారిశెట్టి ఉమ అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే ధర్మపురి దేవాలయం ఈఓ సతీమణి నిరూప కూడా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి భక్తి ప్రగాఢతను చాటుకున్నారు. దేవాలయ అర్చకులు తోమాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య కళ్యాణం వైభవంగా జరిగింది. కల్యాణం అనంతరం భక్తులకు వడపప్పు, పానం, అలాగే ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వేడుకలో వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ రాంబాబు, కమిటీ సభ్యులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రామవరం గ్రామంలో రామాలయంలో గ్రామ ప్రజల సమక్షంలో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ పట్టు వస్త్రాలు, పుస్తె మెట్టెలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిందె రామోజీ, మాజీ ఎంపిటిసి చెంచు మణెమ్మ, భజన మండలి సభ్యులు వెంకటరామారావు, శేఖర్, సోమరాములు, సోమశేఖర్, యాదగిరి,ఎన్ ఆర్ ఐ డాక్టర్ దివాకర్ రావు, వెంకటేశ్వరరావు, నర్సింహ్మస్వామి, భక్తులు, గ్రామ ప్రజలు వేదపండితులు రఘువర్దన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద బాయితండాలో అభయ ఆంజనేయ స్వామి ఆలయం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితులు లక్ష్మణా చార్యులు మంత్ర ఉచ్ఛరనతో జరిగింది. ఈ కార్యక్రమాన్ని పుస్కురి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా రాములోరి కళ్యాణం

- **పట్టువస్త్రాలు సమర్పించిన సర్పంచ్... జ్యోతి ప్రకాష్**
- **కళ్యాణ ఘట్టాన్ని తిలకించి తరించిన భక్త జనం**





**నల్లబెల్లి మార్చి 27( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిగినాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు సీతారాముల కళ్యాణం ఉత్సవానికి ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేశారు. కళ్యాణం ను కనులారా చూసేందుకు మండల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున కదలివచ్చారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ఆలయ ప్రాంగణం వరకు టెంట్లు ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల తర్వాత శంకు,చక్ర ధనుర్ బానాలు ధరించి సీతతో కూడిన రామయ్య ఉత్సవ విగ్రహాలను హనుమాన్ ఆలయం నుండి పల్లకిలో ప్రధానరహదారి గుండా కళ్యాణ మండపానికి తీసుకొచ్చిన అర్చకులు, భక్తులు అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. కళ్యాణం కోసం ప్రత్యేకంగా పట్టువస్త్రాలను సీతారాములకు ధరింప చేశారు. భక్త రామదాసు చేయించిన చింతాకు పతకం సీతమ్మకు, పచ్చల హారం రామయ్యకు లక్ష్మణుడికి రామమాడ ధరింపజేశారు. లగ్న ముహూర్తం రాగానే సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు వడపప్పు బెల్లం పానకం అందజేశారు అనంతరం మాజీ సర్పంచ్ నానబోయిన కోమల రాజారాం దంపతులు భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్చకులు కొండ కృష్ణ, తిరుమలగిరి సత్యం, ప్రభాకర్, నాగవెల్లి శ్రీనివాస్, నాన్న బోయిన రాజారాం, ప్రకాష్,ప్రమోద్, విజయ్, నరహరి, గంగిశెట్టి నాగభూషన్, కొండ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు మండలంలోని నందిగామ గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పునీతులయ్యారు. భక్తిశ్రద్ధలతో క్రతువు ఆలయ అర్చకులు కిస్టోజు రవి శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్. లత దంపతులతో పాటు ఆలయ పూజారి ఇంగోలి వీరన్న దంపతులు, హింగే మురళీధర్ పూలబాయి దంపతులు పీటలపై కూర్చుని కల్యాణ క్రతువులో పాల్గొన్నారు. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులు, భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణం 'జై శ్రీరామ్' నామస్మరణతో మారుమోగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జంగిలి మోహన్, మాజీ సర్పంచ్ లు జంగిలి శంకరయ్య, నాగులగాని సలేంద్ర నాగేశ్వర రావు. జంగిలి శ్రీనివాస్, వైనాల పవన్, గుగులోతు రఫీదు నాయక్, తిమ్మాపురం శివ, మోర్తాల రఘుపతి తదితరులు పాల్గొన్నారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

## శ్రీరామనవమి పూజలు నిర్వహించిన మంకు మంజుల సత్యనారాయణ రావు ఆవుల స్వాతి అనిల్ కుమార్ దంపతులు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 27** చాతారాజు పల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో పవిత్రమైన శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో దర్శించుకుని కళ్యాణం జరిపించిన మంకు మంజుల సత్యనారాయణ రావు ఆవుల స్వాతి అనిల్ కుమార్ దంపతులు, శ్రీరామనవమి సందర్భంగ ప్రజలందరికీ హృదయపూర్వక శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహా అన్నదానం ఏర్పాటు చేశారు శ్రీరామనవమి పురస్కరించుకొని మాట్లాడుతూ, ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందం ఆయురారోగ్యం ఐశ్వర్యాలతో వికసించాలని సమాజంలో న్యాయం శాంతి సౌభ్రాతృత్వం మరింత పరిస్థితి కావాలని వారు ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన శ్రీరామనవమి పర్వదినం ప్రతి ఇంట సంతోషాలు నింపి ప్రతి ఉదయములో భక్తి విశ్వాసాలను వెలిగించాలని కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి పవన్ గ్రామ పెద్దలు గణపతిరావు శ్రీధర్ రావు జగన్మోహన్ రావు భాస్కర్ రావు ప్రసాద రావు రవీందర్ రామారావు అస్లాం పాషా నవీన్ నితీష్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేశవాపూర్ లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం





**వెంకటాపూర్ మార్చి 27 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో శ్రీరామ నవమి పర్వదినాన శ్రీ సీతారాముల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ తోట భద్రయ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. యువకులు మహిళలు కోలాటాలు,సీతారామ నామ స్మరణ,ధూప -దీపనైవేద్యాలతో శ్రీ సీతారామస్వామి ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండి పోయింది.పురోహితు ల వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం సీతా రాముల కళ్యాణం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులంతా భోజనాలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తోట భద్రయ్య,కమిటి నాయకులు మాట్లాడుతూ..రామ రామ రామేతి రమేరామే మనోరమే వంటి శ్లోకాల శ్రవణం,రామ భజన కీర్తనలు,భక్తకోటిస్తోత్రా రాధనల మధ్య కనువిందుగా కల్యాణం జరిగిందన్నారు. శ్రీరాముడు ప్రజా పరిపాల కుడిగా త్యాగమయ జీవితం గడిపిన చక్రవర్తి అని,లోక కళ్యాణం కోసం కష్టాలను భరించిన సీతా రాముల పవిత్ర బంధం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## నర్సాపూర్ లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**వెంకటాపూర్ మార్చి 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో శ్రీరామ నవమి పర్వదినాన శ్రీ సీతారాముల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గై రుద్రమదేవి అశోక్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. యువకులు మహిళలు కోలాటాలు,సీతారామ నామస్మరణ,ధూప–దీప నైవేద్యాలతో శ్రీ సీతారామ స్వామి ప్రాంగణం భక్తి పార వశ్యంతో నిండిపోయింది. పురోహితుల వేద మంత్రో చ్చారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు.కళ్యాణం అనంతరం సీతారాముల కళ్యాణం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులంతా భోజనాలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గై రుద్రమదేవి అశోక్ మాట్లాడుతూ..రామ రామ రామేతి రమే రామే మనో రమే వంటి శ్లోకాల శ్రవణం, రామభజన కీర్తనలు,భక్తకోటి స్తోత్రా రాధనల మధ్య కనువిందుగా కల్యాణం జరిగిందన్నారు.శ్రీరాముడు ప్రజా పరిపాలకుడిగా త్యాగ మయ జీవితం గడిపిన చక్రవర్తి అని,లోక కళ్యాణం కోసం కష్టాలను భరించిన సీతా రాముల పవిత్ర బంధం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకకు హాజరైన కేంద్ర ఖాది మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్





**వర్ధన్నపేట, మార్చి 27, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట పట్టణ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి పరవశంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ శ్రీ ఈగ మల్లేశం హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఈగ మల్లేశం కి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఈగ మల్లేశం గారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భక్తులకు ఆధ్యాత్మిక సేవలు మరింతగా అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు వరంగల్ మాజీ మేయర్ కక్కే సారయ్య, కరిమిల్ల సంపత్ రావు, కొండేటి సత్యం, శ్రీను, యుగంధర్, నాగరాజు, శ్రీధర్, వెంకట నర్సు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ కళ్యాణ మహోత్సవం ఘనంగా సాగి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.

# నేత్రపర్వంగా పట్టాభి సీతారాముల కళ్యాణం





- **శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువులు నిర్వహించిన వేద పండితులు**
- **భారీగా తరలివచ్చిన భక్తజనం**
- **కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
- **ఆలయ ప్రాంగణంలో మహా అన్న ప్రసాద వితరణ**



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 27** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారి కల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. వేద పండితులు ఆలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు, దూర్వాసాచార్యులు శ్రీనివాసచార్యులు సముద్రాల సంపత్ చార్యులు, కళ్యాణ మహోత్సవ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం ధ్వజారోహణం గరుడ ముద్దలు ఎగర వేయడం, ఎదుర్కోలు, బేరి పూజ, దేవతా ఆహ్వానం కళ్యాణ ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు జంగిలి శ్రీనివాస రావు, వెంకటేశ్వరరావు దంపతుల పక్షాన రాజేందర్ శ్రీకళా దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆర్టిఏ తాళ్లపల్లి రాజన్న గౌడ్ కిరణ్మయి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. శ్రీరామనవమి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ పక్షాన శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. కళ్యాణ ఉత్సవం అనంతరం గణపురం మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, వారి సోదరులు, శివ గౌడ్, తిరుపతి గౌడ్ లు వారి తల్లిదండ్రులైన దూలం ఆగమ్మ, వెంకటయ్య దంపతుల జ్ఞాపకార్థం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## కన్నులపండువగా రాములోరి కళ్యాణం

- **- ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు**
- **- అశేషంగా తరలివచ్చిన భక్తజనం**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం జిల్లా వ్యాప్తంగా కన్నులపండుగా జరిగింది.ప్రధాన ఆలయాల్లో ఉదయం నుండే ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు సీతా రాములకు చెరో వైపు ఉండి పెళ్లి తంతు నిర్వహించారు. ములుగులోని ఎస్‌బిఐ రోడ్డులో గల కోదండ రామాలయంతో పాటు హనుమాన్ నగర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం(శ్రీక్షేత్రం)లో శ్రీరాముడు,సీతమ్మతల్లి పెండ్లికొడుకు,పెండ్లికూతురు లా ముస్తాబు చేసి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం జరిపించారు.వేదపండితులు పొడిశెట్టి శేషాచార్యులు, డాక్టర్ సముద్రాల శ్రీనివాసా చార్యుల వేద మంత్రోత్సాల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.జై శ్రీరాం,సీతా సమేత రామచంద్ర స్వామీకి జైఅంటూ భక్తులు నినాదాలు చేశారు.అనంతరం బెల్లం పానకం,పప్పు పంపిణీ చేశారు.ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.సాయంత్రం ములుగు వీధుల్లో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ క్షేత్రం ఆలయ అధ్యక్షుడు గండ్రకోట కుమార్,మున్సిపల్ చైర్మన్ చింతనిప్పలు చంద్రకళ భిక్షపతి,కౌన్సిలర్లు గండ్రకోట వాణి,బైకని అనూష,బైకని సునీత,రేసోజు పద్మ, గుంటోజు పావని,ఆలయ కమిటీ సభ్యులు కొత్తపల్లి బాబు రావు,ఓదెల రమేష్ సుతారి సతీష్,సల్పాల శ్రీను, ఒజ్జల లింగన్న,బైకని సాగర్, గంధం విజేందర్,మహేందర్, ఇమ్మడి రాకేష్ యాదవ్, నూనె భిక్షపతి,ఇమ్మడి రమేష్,కొత్తకొండ రమేష్, కాపిడి ప్రభాకర్,గొర్రె అంకూస్,శీలం వేణు,నన్నే వేణ లింగన్న,సూర రఘు, బైకని రాజశేఖర్,భూషవేన రమేష్,నరిగే చంద్రమౌళి, గుండెవేన రమేష్,గుర్రం సాయి,దిడ్డి రాజకుమార్, అక్కినపల్లి ఓం ప్రకాష్,జల్ల కొమురయ్య,సూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**వెంకటాపూర్ మార్చి 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో శ్రీరామ నవమి పర్వదినాన శ్రీ సీతారాముల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది.వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ తూడి సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. యువకులు మహిళలు కోలాటాలు,సీతారామ నామస్మరణ,ధూప–దీప నైవేద్యాలతో శ్రీ సీతారామ స్వామి ప్రాంగణం భక్తి పార వశ్యంతో నిండిపోయింది. పురోహితుల వేద మంత్రో చ్చారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు.కళ్యాణం అనంతరం సీతారాముల కళ్యాణం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులంతా భోజనాలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తూడి సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రామ రామ రామేతి రమే రామే మనోరమే వంటి శ్లోకాల శ్రవణం,రామభజన కీర్తనలు,భక్తకోటి స్తోత్రా రాధనల మధ్య కనువిందుగా కల్యాణం జరిగిందన్నారు. శ్రీరాముడు ప్రజా పరిపాల కుడిగా త్యాగమయ జీవితం గడిపిన చక్రవర్తి అని,లోక కళ్యాణం కోసం కష్టాలను భరించిన సీతా రాముల పవిత్ర బంధం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఆపదలో 'ఆపద్భాంధవుడు '...

- ప్రాణం నిలిపే 108 చక్రం!
- ఒక్క ఫోన్ కాల్,ఒక్క నిండు ప్రాణం.
- ములుగు జిల్లాలో 108 సేవల మానవత్వం,
- ప్రాణాల కోసం పరిగెత్తే ఉపకారులు,
- తల్లి బిడ్డల ప్రాణాల కోసం టైం తో పోటీ.
- అత్యవసర ఆశా కిరణాలు,108 సేవల పై హర్షవ వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజానీకం.





**ఏటూర్ నాగారం మార్చి 27 ప్రజా జ్యోతి**

ములుగు జిల్లాలో ఎక్కడో ఒక గ్రామం ..రాత్రి వేళ ఉన్నట్టుంది గుండె నొప్పితో కుప్ప కూలిన ఒక వృద్ధురాలు భయంతో అల్లాడుతున్న కుటుంబ సభ్యులకు వెంటనే గుర్తొచ్చిన అంబులెన్స్ ఒకే ఒక్క కాల్ 108 కి సమాచారం.క్షణాల్లో సైరన్ మోగిస్తూ చేరుకున్న అంబులెన్స్,తక్షణమే ప్రాథమిక చికిత్స,మెరుగైన సేవలకైc ఆసుపత్రికి తరలింపు,చివరికి బ్రతికిన వృద్ధురాలు,ఇది ఒక ఘటన మాత్రమే కాదు ములుగు జిల్లా ఏదో ఒక గ్రామంలో పునరావృతం అవుతున్న మానవతా గాధ.మార్చి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం ములుగు జిల్లాలో అత్యవసర కేసులు చేసిన అంబులెన్స్ కేసుల వివరాలు 18886.మానవ మనుగడలో సగటు మనిషి జీవిత ప్రయాణంలో ఏదో ఒక పని కోసం ,పొట్ట కూటి కోసం కోటి విద్యలన్నట్లు అడుగు బయటపడితేనే అన్నం దొరికే సందర్భం ,ఏ ప్రమాదం ఎటు వైపు నుండి పొంచి ఉందో తెలియదు.ఈ క్షణంలో ఏ ఆపద వచ్చిన మనకు సడెన్ గా గుర్తొచ్చేది అంబులెన్స్ 108 సంస్థ. ములుగు జిల్లా వ్యాప్తంగా అంబులెన్స్ సేవలు అందించి కేసు వివరాలు ముఖ్యంగా రోడ్డుప్రమాదాలు:1569, ప్రెగ్నెన్సీ కేసులు:2461, అకస్మారక స్తితి కేసులు:827,కడుపు నొప్పి:2437,శ్వాస కోశ సంబంధితవ్యాధులు:1251,డొమెస్టిక్ ఆక్సిడెంట్ కేసులు:953,హార్ట్ ఎటాక్ గుండె సంబంధిత కేసులు:932,గడ్డి మందుఇతరపురుగు మందులు:863,మూర్ఛ ఫిట్స్ కేసులు:647,ఆత్మహత్య సూసైడ్ కేసులు:368,పక్షవాతం కేసులు:271,జంతువు దాడి కేసులు:445,బర్నింగ్ గాయాలు:47.ఇతర వ్యాధులకు సంబంధించినవి:5816,ములుగు జిల్లా మార్చి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం కేసులు 18886 కేసులు చేసినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా 108,102 అత్యవసర సేవల ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్,ములుగు జిల్లా మేనేజర్ రాజు కుమార్ తెలిపారు.ప్రజలకు ఉచితంగా ప్రతి పల్లెలో,ప్రతి మారుమూల ప్రదేశాల్లో అత్యవసర సేవలకు,ఆపద్భాందవులుగా సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి జిల్లా ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## “ప్రభుత్వ భూమి హాంఫట్”

- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి అక్రమ విక్రయాలు



**ఏటూర్ నాగారం మార్చి 27 ప్రజా జ్యోతి**ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రంలో భారీ భూదందా ఆలస్యంగా వెలుగు చూస్తున్న అనేక అక్రమాలు భూ కబ్జా దారుల బాగోతం. మండల కేంద్రంలోని వై-జంక్షన్ వద్ద ఉన్న సర్వే నంబర్ 222లోని సుమారు 15 గుంటల విలువైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారుల అండదండలతో కొంతమంది ప్రభావశీలులు కోట్ల రూపాయలకు అక్రమంగా విక్రయించినట్లు సంచలన ఆరోపణలు వెలువడుతున్నాయి.1949 సంవత్సరం నుంచే ఈ భూమి ప్రభుత్వ ఆస్తిగా రికార్డుల్లో నమోదై ఉండగా, ప్రస్తుతానికి కూడా అదే స్థితిలో కొనసాగుతోంది. అయినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక సహకారంతో ఈ భూమిని ప్రైవేటు వ్యక్తుల పేర్లకు మళ్లించి విక్రయాలు జరిపినట్లు సమాచారం.స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, “ప్రభుత్వ భూములు కూడా సురక్షితం కాకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి?” అంటూ ప్రశ్నిస్తున్నారు. బాధ్యత వహించాల్సిన రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ భూములను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఘనంగా సీత రాముల కళ్యాణ మహోత్సవం





**ఏటూర్ నాగారం మార్చి 27 ప్రజా జ్యోతి** శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ వేడుకల్లో భాగంగా సీతాదేవి రాముడు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు ఎలా ప్రగడ నాగేశ్వరరావు శర్మ, మణికంఠ శర్మ, ముక్కావల వెంకటనారాయణ శర్మ, హృతిక్ వేదమంత్రాలు మధ్య స్వామి వారి కళ్యాణం శోభాయ మానంగా జరిగింది. మట్టెలు మంగళ సూత్రాలు, పూలమాలలు అలంకరించి జిలకర బెల్లాన్ని ఉత్సవమూర్తులకు అలంకరించారు. మణికంఠ వెంకటనారాయణలో పూలమాలతో నృత్యాలు చేశారు. స్థానిక సర్పంచ కాకుల మరి శ్రీలత, నరసింహారావు హాజరై పట్టు వస్త్రాలు మట్టెలు మంగళ సూత్రాలను అందజేశారు. చుట్టుపట్టు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. మేళ తాళాలతో ఊరేగింపుగా తలంబ్రాలు బియ్యాన్ని తీసుకువచ్చారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అలవాల శ్రీనివాస్, కోశాధికారి దీనబంధు స్వామి, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చే న్న రాంబాబు, బాల ప్రసాద్, దన్నపునేను కిరణ్, పెండ్యాల సంతోష్, వెలకంటి శ్రీనివాస్, బాలే సతీష్, సిసింద్రీ. , ఎక్కడి జగదీష్, గీకు రూ అనిల్, రావు మామిడి రాంబాబు, నరసింహారావు, లోటపేటలో దినేష్, గ్రామ పెద్దలు వెంకన్న గుండ్ల దేవేందర్ పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవాలు

- ఆధ్యాత్మిక శోభతో నిండిపోయిన గ్రామాలు
- మండలంలోని గ్రామాలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దేవాలయాల సందర్శన కళ్యాణాలకు హాజరు
- వందలాదిగా తరలిన భక్తులు ప్రజలు

**రాయపర్తి మార్చి 27 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కొత్తూరు, పెరిక వేడు , కొండాపురం, సన్నూరు, గ్రహాలు పెల్లి ఆరెగూడెం గ్రామాల దేవాలయాల సందర్శించి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి. బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు. రాయపర్తి మండల కేంద్రంలోని సుమారు 600 సంవత్సరాల చరిత్ర గల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీరామనవమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొని పూజాది కాలను తిలకించారు. ఆలయ పూజారూలు ఆయనకు స్వాగతం పలికారూ.నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలుతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు రంగాచార్యులు , రామకృష్ణమాచార్యులు, రమణాచార్యులు, శ్రీనివాసాచార్యులు శ్రీధరాచార్యులు, వెంకటరత్నమాచార్యులు గ్రామ సర్పంచ్లు వివిధ గ్రామాల మండల స్థాయి, గ్రామస్థాయి,కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తిమ్మాపురంలో అంగరంగ వైభవంగా "సీతారాముల కళ్యాణం"

- సర్పంచ్ వేల్పుల రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు



**సంగెం,మార్చి27(ప్రజాజ్యోతి ):**మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శ్రీ రామ నవమి వేడుకలు శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరిగాయి. చైత్ర శుద్ధ నవమిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ వేల్పుల రాజు యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం శాస్త్రోక్తంగా జరిగింది.ఈ కళ్యాణంలో రాముని తరుపున సర్పంచ్ వేల్పుల సునీత-రాజు యాదవ్ దంపతులు,సీత తరుపున మెంత్తుల కళ్యాణి- రజినీకాంత్,దంపతు లు కళ్యాణ వేడుకలో పాల్గొని పట్టు వస్త్రాలు,తలంబ్రాలను సమర్పించారు. గ్రా మస్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని కనులారా వీక్షించారు.
**అన్నదానం:**కళ్యాణం అనంతరం భక్తులందరికీ గ్రామ సర్పంచ్ వేల్పుల రాజు యాదవ్ ఆధ్వర్యంలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే,వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు చల్లటి పానకం,వడపప్పు పంపిణీ చేశారు.సాయంత్రం స్వామివారి శోభాయాత్రతో గ్రామం రామ నామ స్మరణతో మారుమోగింది.ఈ సందర్భంగా సర్పంచ్ రాజు యాదవ్ మాట్లాడుతూ..శ్రీరాముని ఆశీస్సులు గ్రామ ప్రజలందరి పై ఉండాలని,గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ వేడుకల్లో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట, మార్చి (27, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్ధన్న పేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శ్రీరాముడు చూపిన ధర్మం, న్యాయం, విధేయత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సీతారాముల అనుబంధం, ప్రేమానురాగాలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. తల్లిదండ్రుల పట్ల శ్రీరాముడు చూపిన భక్తి, గౌరవం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. రామరాజ్యం అంటే కేవలం పరిపాలన కాదు, కుటుంబ విలువల సమ్మేళనం. నేటి యువత సీతారాముల జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిపై తనకున్న నిబద్ధతను వ్యక్తం చేస్తూ, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం తన సొంత జీతం నుంచి నిధులు కేటాయిస్తానని ప్రకటించారు. ఆలయ పునర్నిర్మాణం మరియు అవసరమైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## జి.ఎం.ఆర్ లో కనుల పండుగ గా సీతారాముల కళ్యాణం




**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మార్చి 27.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లో గల జి.ఎం.ఆర్ వెంచర్ నందు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ మహోత్సవంలో గీట్ల సంపత్ రెడ్డి జలజ దంపతులు, రాచమడుగు లక్ష్మణరావు శాంత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ సమయంలో భక్తి పారవశ్యం తో నృత్యం చేయడం అందరిని ఆకట్టుకుంది. కళ్యాణ మహోత్సవానికి జి.ఎం.ఆర్ వెంచర్ కుటుంబ సభ్యులందరూ హాజరై కన్నుల పండుగగా కళ్యాణాన్ని వీక్షించినారు. అనంతరం స్వామివారికి పాలకాయ సమర్పించి స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలను స్వీకరించి తరించారు. ఈ కళ్యాణం సందర్భంగా స్వామివారికి సైన్ల నాగరాజు వెన్నెల దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా మారెళ్ళ కుమార్ దంపతులు మంగళసూత్రం మట్టెలుల అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవం లో దెబ్బట వంశీకృష్ణ ఆచార్యుల తో పాటు జిఎంఆర్ నందనం అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వారు చెట్ల పెంపకం ను పట్టించుకోకపోవడం బాధాకరం.

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి.
- కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు.





**వర్ధన్నపేట మార్చి 27, ప్రజా జ్యోతి** వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గుజ్జ పుల్లయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు, మూడవ డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు (మున్సిపల్ ఫ్లోర్ లీడర్) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని డివైడర్ల మధ్య ఉన్న చెట్లు ఎండిపోతున్న పరిస్థితిని గమనించి స్పందించిన ఆయన, చెట్లకు నీరు పోసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గుజ్జ వీర రాఘవ రావు మాట్లాడుతూ, "పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు" అని, చెట్లు మానవ జీవనానికి ప్రాణాధారం అని పేర్కొన్నారు. ఎండ తీవ్రత కారణంగా చెట్లు ఎండిపోతున్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది సరైన శ్రద్ధ చూపకపోవడం బాధాకరమని విమర్శించారు. చెట్లను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్, తుమ్మల అరుణ–శ్రీధర్, చిలువేరు రమ–రాజశేఖర్, బానోత్ జ్యోతి–నవీన్, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, అంగోతు బిక్షపతి, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, తోటకూరి రాజమణి, పూజారి రఘు, మాజీ పట్టణ అధ్యక్షులు తోటకూరి శ్రీధర్, మార్త సారంగపాణి, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి డా. కొండేటి శ్రీనివాస్, భూక్య రామన్న, మూడవ డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్, పదవ డివిజన్ అధ్యక్షులు కొండేటి సంపత్, ఎరుకొండ వేణుగోపాల్ రావు, పిట్టల రాజు, వసంత్ నాయక్, కోమాండ్ల వెంకట్ రెడ్డి, గడ్డం సంతోష్, రామగిరి ప్రశాంత్, కర్ర వెంకట్ రెడ్డి, బాల్లే రమేష్, గబ్బేట బాబు, ఐత ఎల్లయ్య, కొండేటి రాజు, ఎం.డి. మైబెల్లి, బక్కతట్ల శ్రీనివాస్, భూమ రమేష్, గడ్డం కుమారస్వామి, ఇలబెల్లి ఆనందం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చెట్ల సంరక్షణపై అవగాహన పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించారు.

## ముగిసిన మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు

- పునరుద్ధరించబడిన తాగునీటి సరఫరా



**ఏటూరునాగారం, మార్చి 27 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు రోజులుగా తాగునీటి సరఫరాకు ఆటంకం కలిగించిన మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ మరమ్మతు పనులు ఎట్టకేలకు శుక్రవారం సాయంత్రానికి విజయవంతంగా పూర్తయ్యాయి. సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు వార్డు సభ్యులు బట్టు మానస గోపి ప్రత్యేక చొరవ తీసుకుని, మూడు రోజుల పాటు అహర్నిశలు శ్రమించి ఈ సమస్యను పరిష్కరించారు. విద్యుత్ శాఖ పనుల వల్ల ప్రమాదవశాత్తు ధ్వంసమైన ఈ పైపులైన్ మరమ్మతు చేయడం సవాలుగా మారింది. అయినప్పటికీ, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి పర్యవేక్షణ: సర్పంచ్ శ్రీలత బట్టు మానస గోపి స్వయంగా పనుల వద్దే ఉండి, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.యుద్ధప్రాతిపదికన పనులు: ఇతర ప్రాంతాల నుండి ప్రత్యేక వెల్డింగ్ యంత్రాలను, సామాగ్రిని తెప్పించి, మూడు రోజుల పాటు పనులను కొనసాగించారు.ప్రధాన పైపులైన్ లీకేజీలను అరికట్టి, శనివారం ఉదయం నుండి గ్రామమంతటా యథావిధిగా తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "పైపులైన్ దెబ్బతినడం వల్ల గత మూడు రోజులుగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బంది మాకు తెలుసు. ఈ క్లిష్టసమయంలో మా పనులకు ఆటంకం కలగకుండా, ఎంతో ఓపికతో మాకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ, ముఖ్యంగా వార్డు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాం" అని పేర్కొన్నారు.ముఖ్యంగా వార్డు సభ్యులు బట్టు మానస గోపి ఈ పనుల పూర్తి కోసం సిబ్బందితో కలిసి నిరంతరం శ్రమించారని, వారి కృషితోనే పనులు త్వరగా పూర్తయ్యాయని సర్పంచ్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు మరియ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది


## ఇంచర్లలో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మండలం శ్రీరామ నవమి పర్వదినాన శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ముషినిపెల్లి కుమార్ గౌడ్ అధ్యక్షతన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. యువకుల కోలాటాలు, మహిళల సీతారామ నామస్మరణ,ధూప–దీప నైవేద్యాలతో శ్రీ సీతారామ స్వామి గుట్టప్రాంగణం భక్తి పారవశ్యంతోనిండిపోయింది. పురోహితుల వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు.కళ్యాణం అనంతరం ఉప సర్పంచ్ మామిడి అశోక్‌తో కలిసి సర్పంచ్ మాట్లాడుతూ.. రామ రామ రామేతి రమే రామే మనోరమే వంటి శ్లోకాలశ్రవణం,రామభజన కీర్తనలు,భక్త కోటి స్తోత్రారా ధనల మధ్య కనువిందుగా కల్యాణం జరిగిందన్నారు. శ్రీరాముడు ప్రజా పరిపాలకుడిగా త్యాగమయ జీవితం గడిపిన చక్రవర్తి అని,లోక కళ్యాణం కోసం కష్టాలను భరించిన సీతా రాముల పవిత్ర బంధం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ఉప సర్పంచ్ మామిడి అశోక్,వార్డు సభ్యులు శ్రీనివాస్,రవి, మనోహర్, లక్ష్మణ్, నరేందర్, రోజారాణి, లావణ్య, రజిత, విజయ, ఉత్సవ కమిటి గ్రామ పెద్దలు,ప్రముఖులు,భక్తులు, నాయకులు,మహిళలు, ప్రత్యేకించి యువతకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసుల విధులకు ఆటంకం మాజీ ఎంపీపీ, సర్పంచ్‌పై కేసులు

**చెన్నారావుపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)** పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు గాను మండల కేంద్రంలోని జల్లి గ్రామానికి చెందిన పలువురిపై కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొంతరబోయిన కొమ్మలు, ఆయన కుమారులను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. వారిని రిమాండ్ నిమిత్తం తరలిస్తున్న తరుణంలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు.నిందితులను జైలుకు తీసుకెళ్తున్న ఎస్కార్ట్ సిబ్బందితో సర్పంచ్, ఉపసర్పంచ్ సహా మరికొందరు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఎలాంటి అనుమతి లేకుండా పోలీస్ స్టేషన్ ముందు నిరసనకు దిగారు. ఈ వ్యవహారం వెనుక మాజీ ఎంపీపీ జక్క అశోక్ ప్రోద్బలం ఉన్నట్లు సమాచారం మేరకు ఎస్ఐ లక్ష్మణమూర్తి ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.కేసు నమోదు ప్రభుత్వ విధులను అడ్డుకున్నందుకు గాను మాజీ ఎంపీపీ జక్క అశోక్, సర్పంచ్ యాట సుధాకర్, బాబు, కుమారస్వామి, క్రాంతి, శరత్, మల్లేశం, సుజాతలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


Date: 25.03.2026.
Cr. No 30/2026 U/sec 296(b),118(2),351(2) r/w 3(5)BNS, sec 3(1)(r)(s),3(2)(va) SC/ST POA Act
ASI/2326
at 16:00 hours
Scanned with CamScanner

# డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలి

- కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ఏటూరునాగారం మార్చి 27 ప్రజా జ్యోతి** డ్రైనేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలినీ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. మార్నింగ్ వాకింగ్‌లో భాగంగా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూర్ నాగారం గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువ పనులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు కాంట్రాక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు నీటిప్రవాహంసాఫీగాఉండాలి:డ్రైనేజీకాలువల నిర్మాణం చేపట్టేటప్పుడు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా సరైన లెవెలింగ్ చూసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది కలగకూడదు కాలువల్లో నీరు సాఫీగా వెళ్లేలా శాస్త్రీయంగా పనులు పూర్తి చేయాలని, అప్పుడే వర్షాకాలంలో ప్రజలకు మురుగు నీటి సమస్య ఉండదని స్పష్టం చేశారు.నాణ్యతతో కూడిన పనులు పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడూరి రఘు, ఎండి వలీ బాబా, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డ్ సభ్యులు గండేపల్లి నాగరాజు, పర్వతాల లాలయ్య, జాడి బోజారావు, బాసాని శేఖర్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోనాపురంలో కన్నులపండువగా సీతా రాములకల్యాణం



**చెన్నారావుపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ – హారతి దంపతులు స్వామివారికి తలంబ్రాలను సమర్పించారు.పురం శివకుమార్ – చంద్రకళ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేశారు.అర్చకులు కసివొజ్జల శివకృష్ణ చార్యులు, సునీల్ చార్యులు శాస్త్రోక్తంగా, కన్నులపండువగా కల్యాణ క్రతువును జరిపించారు.ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ మహిళలు మంగళహారతులు పాడుతూ, రామనామ స్మరణతో వేడుకలకు ఆధ్యాత్మిక శోభను చేకూర్చారు. అనంతరం భక్తులందరికీ గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంబిరు రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యూర్‌లో ఆధ్యాత్మిక శోభ

- శ్రీరామచంద్రుని పాద చెంత
- కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ఏటూరునాగారం (రొయ్యూరు) మార్చి 27 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామం భక్తి పారవశ్యంలో మునిగితేలింది. లోక కల్యాణార్థం నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత గారు దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అభివృద్ధికి భక్తితో పాటు సేవా దృక్పథాన్ని చాటుకుంటూ, రొయ్యూరు దేవస్థానంలోని "ముత్యాల మండప" నిర్మాణ పనుల నిమిత్తం లక్ష్మణ్ బాబు ₹25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు) నగదును ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు.భక్తి శ్రద్ధలతో దర్శనంకళ్యాణ మహోత్సవ వేడుకను వీక్షించిన అనంతరం, కాకులమర్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "సీతారాముల ఆశీస్సులతో మన ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంచుతాయని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎ సిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ స్థానిక సర్పంచ్ కవిరి అర్జున్, గుడి చైర్మన్ అల్లంల రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం లక్ష్మణ్, వార్డ్ సభ్యులు కొండగుర్ల తిరుపతి, కురుమ శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది

# సంగెంలో కనులపండువగా రామయ్య పెళ్లి..తరించిన భక్తజనం..!

- పట్టువస్త్రాలు తలాంబ్రాలు సమర్పించిన సర్పంచ్ పేర్ల లలిత-రమేష్ మాజీ ఎంపిపి కంధగట్ల కళావతి-నరహరి





**సంగెం,మార్చి27(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోనీ శ్రీ గంగా భవాని సమేత సంఘమేశ్వర ఆలయంలో శ్రీ రామనవమి వేడుకలు గ్రామ పురోహితుడు(అయ్యగారు) అప్పే నాగార్జున శర్మ శుక్రవారం రోజున అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరిగాయి.చైత్ర శుద్ధ నవమిని పురస్కరించుకుని గ్రామ ప్రజలందరి సహకారంతో, గ్రామ సర్పంచ్ పేర్ల లలిత–రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు.ఈరోజు జరిగిన కళ్యాణంలో రాముని తరుపున మాజీ ఎంపిపి కందగట్ల కళావతి నరహరి,సీతా మహాలక్ష్మి తరుపున సర్పంచ్ పేర్ల లలిత–రమేష్,లక్ష్మనమూర్తి తరుపున నూర కవిత వేణు,హనుమంతుని తరుపున ఉండీల శిరీష మల్లికార్జున్ పాల్గొన్నారు.అనంతరం అన్నదానం నిర్వహించి,శోభయాత్ర నిర్వహించారు.ఈ ఉత్సవాలలో గ్రామ ప్రముఖులు,యువకులు పాల్గొనగా ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో కళ్యాణమహోత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగింది

# హైటెక్ నిఘా..వినూత్న సైన్ బోర్డులు..!

- ప్రమాదాలకు చెక్ పెడుతున్న సంగెం ఎస్సై వంశీకృష్ణ టీమ్...
- వేగానికి కళ్లెం ప్రాణానికి కవచం..పోలీసుల వినూత్న ప్రయోగం సక్సెస్

**సంగెం,మార్చి27(ప్రజాజ్యోతి):**వరంగల్ జిల్లా సంగెం మండలంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఎస్సై వంశీకృష్ణ ఆధునిక సాంకేతికతతో కూడిన సైన్ బోర్డులను వినూత్న అవగాహన కార్యక్రమాలను శుక్రవారం రోజున డిసిపి అంకిత్ కుమార్,ఏసీపీ వెంకటేష్,సిఐ రాజగోపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు.అనంతరం సైన్ బోర్డుల ప్రాముఖ్యతను వివరించారు.రోడ్ల పై ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ బోర్డులను రూపొందించామని తెలిపారు.ఈ సైన్ బోర్డులు వాహనదారులకు హెచ్చరికలు,సూచనలు ఇస్తూ అప్రమత్తం చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యంగా వేగ నియంత్రణ,మలుపులు,ప్రమాదకర ప్రాంతాల వద్ద వీటి ఉపయోగం ఎంతో ఉందని అధికారులు పేర్కొన్నారు.ఇంతకుముందు పోలీసులు ప్రవేశపెట్టిన 3డీ వెహికల్ నమూనా కూడా మంచి స్పందన పొందిందని,దానివల్ల వాహనదారులు ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాలను నివారిస్తున్నారని తెలిపారు.ఈ వినూత్న చర్యలను చూసిన వాహనదారులు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పోలీసులు తెలిపారు

